




పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి :కమిషనర్

నెల్లూరు : వర్షాకాలపు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నగర వ్యాప్తంగా డ్రెయిన్ కాలువల్లో పూడికతీత పనులు, మురుగు పారుదలకు చర్యలు, దోమల వ్యాప్తి నిర్మూలన వంటి వివిధ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా ఆదిత్య నగర్, రాజీ నగర్, జగదీష్ నగర్, వేదాయపాళెం, పద్మావతి నగర్, ఎన్.వి.జి ఎస్ కళాశాల తదితర ప్రాంతాల్లో బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానికంగా జరుగు తున్న పారిశుధ్య పనులను కమిషనర్ పర్యవేక్షించి అధికారులు, సిబ్బందికి వివిధ సూచనలు జారీ చేశారు. తడి, పొడి చెత్తను వాహనాల ద్వారా ఇళ్ల నుంచి మాత్రమే సేకరించాలని, వీధుల్లో వ్యర్థాలు వేస్తున్న ప్రాంతాలను గుర్తించి స్థానికులను హెచ్చరించాలని సూచించారు. నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, శానిటరీ సూపర్వైజర్లు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.



కోవూరు టిడిపిలో మూడు ముక్కలాట..!

ఎవరికి వారే యమునా తీరే - 'పోలం రెడ్డి' అనుచరుల నుంచే ఇబ్బందులు

కోవూరు నియోజకవర్గ టిడిపిలో నేతలు మూడు ముక్కలాడుతున్నారు. ఎవరికి వారే యమున తీరే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. మాజీ ఎంఎల్ఎ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సీనియర్ నేత పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి గ్రూపులతో టిడిపికి తలనొప్పిగా మారుతోంది. ఈ నేపథ్యంలో కోవూరు టిడిపిలోఎవరు అభ్యర్థి అనే విషయం చర్చసాగుతోంది. పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పేరు వినిపిస్తున్నా, ఇతర పేర్లు ముందుకు వస్తున్నాయి. కోవూరు టికెట్ టిడిపికి కీలకంగా మారింది.



పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి
మాజీ ఎంఎల్ఎ



పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి



చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి

ప్రజాశక్తి-కోవూరు

రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా కోవూరు నియోజకవర్గ అభ్యర్థి గెలుపును ఆదర్శంగా తీసుకోవడం ప్రాంతీయ పార్టీలకు నాటి నుంచి నేటి వరకు ఆనవాయితీగా మారింది. కోవూరు నియోజకవర్గ అభ్యర్థి ఏ పార్టీ వాళ్లు గెలుస్తారో రాష్ట్రంలో అధికారం పార్టీ ఆదే వస్తుందని ప్రజా అభిప్రాయం. ఎన్నికలు సమీపిస్తున్న కోవూరు నియోజకవర్గ టిడిపిలో ముగ్గురు ప్రధాన నాయకులుగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా వ్యవహారం జరుగుతుంది. 2004లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన పోలంరెడ్డి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో నాటి కాంగ్రెస్ వాదులే టిడిపిలో ఆయన అనుచరులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. తొలి నుంచి తెలుగుదేశం పార్టీలో కోవూరు ప్రధాన కేంద్రంలో చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి తనదైన శైలిలో పార్టీ కార్యక్రమాలను నడుపుతుంటారు. ఈ ఇద్దరి మధ్యలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో పట్టు కోసం మల్ల గుల్లాలు పడుతున్నారు. పోలంరెడ్డి శ్రీనివాసరెడ్డి ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా, మరోసారి టిడిపి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కొంత అభివద్ధి కార్యక్రమాలను చేపట్టారు. ఇటీవల కాలంలో చంద్రబాబు నాయుడు కోవూరులో పర్యటించిన సందర్భంగా కోవూరు అభ్యర్థి ఎవరన్నది ఖరారు చేయలేదు. అనంతరం యువగళం పాదయాత్రలో లోకేష్ నాయకత్వంలో జరిగిన పర్యటనలను కోవూరు టిడిపి ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి తన పట్టు కోసం సఫలీకతం చేయడం ఒక గుర్తింపును పార్టీ తెచ్చిపెట్టింది. ఈ క్రమంలో కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థిగా మహిళ ప్రతి అడుగు కార్యక్రమాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏదేమైనప్పటికి పార్టీలో కోవూరు నియోజకవర్గంలో మూడుముక్కలాట సాగుతుందని ప్రజలు చర్చించు కుంటున్నారు. టిడిపికి బలం చేకూర్చుతున్నప్పటికీ వర్గ విభేదాలతో చివరకు వైసిపికి బలం చేకూరే విధంగా సర్వేలో వెళ్లడవుతుందని తెలుస్తుంది. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే పోలం రెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడు సలహాలు సూచనల మేరకు నడుస్తుండటంతో పార్టీకి గండి పడే అవకాశాలు నియోజకవర్గంలో మెరుగ్గా కనిపిస్తున్నాయి. చోటా నాయకుల మాటలతో పోలం రెడ్డి ఆదిపత్య పోరును చలా యిస్తున్నట్లు నియోజకవర్గ ప్రజలు గుసగుసలాడుతున్నారు. చివరకు టిడిపికి బలం సన్నగిల్లుతుందని పార్టీలోనే కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



హస్త కళలను ప్రోత్సహిద్దాం..

ప్రజాశక్తి-నెల్లూరు :చేనేత, హస్తకళలను ప్రోత్సహించి వాటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కళాకారులను ఆదరించాలని నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ పిలుపునిచ్చారు. స్థానిక దర్గామిట్టలోని ఎన్‌జిఒ హోంలో శ్రీ కళాదర్శిని హ్యాండ్ లూం, హ్యాండిక్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ మేళాను నగరపాలక సంస్థ మేయర్ బుధవారం సాయంత్రం ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ చేనేత, హస్తకళలపై ఆధారపడి ఎన్నో కుటుంబాలు జీవిస్తున్నాయని, మన తెలుగు రాష్ట్రాల చేనేత వస్త్రాలకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఉందని, పోచంపల్లి, ఉప్పాడ, మంగళగిరి, ధర్మవరం చీరలకు దేశంలోని వివిధ ప్రాంతాలలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి పొందాయని మేయర్ తెలిపారు.



'ప్రకాశం'లో సంబరాలు చేసుకుంటున్న విద్యార్థులు

'చంద్రయాన్' విజయోత్సవం

ప్రజాశక్తి-కందుకూరు : చంద్రయాన్-3 విజయోత్సవాన్ని ఇ క్లాస్ రూమ్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెరపై ప్రకాశం విద్యార్థులు బుధవారం వీక్షించారు లాండర్ చంద్రుడిపై అడుగుపెట్టగానే జాతీయ పతాకాన్ని చూపిన విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున జయ జయ ధ్వానాలు చేశారు.కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ ప్రపంచానికి మన శాస్త్రవేత్తలు భారత్ సత్తాను చాటారన్నారు. చంద్రుడి దక్షిణ ధవం పై అడుగుపెట్టిన తొలి దేశంగా భారత్ నిలవడం దేశ పౌరులందరికీ గర్వకారణమన్నారు. జాబిల్లిపై భారత పతాక రెపరెపలు మరువలేని మధుర క్షణాలుగా విద్యార్థిని విద్యార్థులు అభివర్ణించారు.అకడమిక్ ఇన్ ఛార్జ్ ఎస్ఎం మీరావళి ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్.రవికుమార్,ఫిజిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ శైలేష్, ఎం.బీ.ఏ విభాగాధిపతి డాక్టర్ దస్తగిరి పాల్గొన్నారు.

రాతపూర్వకంగా అభ్యంతరాలు తెలపాలి :కలెక్టర్




మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

నెల్లూరు :ఓటర్ల జాబితా సవరణలలో రాజకీయ పార్టీలకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు (ఈఆర్ఓ) రాత పూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ ఎం .హరి నారాయణన్ రాజకీయ పార్టీల ప్రతి నిధులకు సూచించారు.జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా ఇంటింటి సర్వే పై కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం వారాంతపు సమా వేశం నిర్వహించారు. తప్పులు లేని, స్వచ్ఛమైన ,ఖచ్చితమైన ఓటర్ల జాబితా తయారీకి జిల్లా యంత్రాంగం అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నదని, అందుకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని కోరారు. కలెక్టర్ ఎం హరినారాయణన్ మాట్లా డుతూ ఈసారి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వారానికి ఒకసారి రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి వారి సలహాలు, సూచనలు, సమస్యలు తెలుసు కుంటు న్నామ న్నారు. వైసిపి అధికార ప్రతినిధి ఎం వి శేషయ్య బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, కాంగ్రెస్ ప్రతినిధి కొండ అనిల్ కుమార్, టిడిపి ప్రతినిధులు చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, భువనేశ్వర ప్రసాద్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయాకర్ ఆమ్ ఆద్మీ జిల్లా కన్వీనర్ ధరణీకుమార్ పాల్గొన్నారు.

అర్హులను ఓటర్లు నమోదు చేయాలి

నగర పాలక సంస్థ పరిధిలో అర్హులను ఓటరుగా నమోదు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఎన్నికల అధికారులకు కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. ఎన్నికల అధికారులు, సూపర్ వైజర్లు, బూత్ లెవెల్ అధికారులతో కార్యాల యంలోని సమావేశ మందిరంలో రెండు సెషన్లలో బుధవారం సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ అర్హులందరినీ ఓటర్లుగా నమోదు చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఓటర్ల జాబితారూపొందించడంలో బి.ఎల్.ఓ లు తమకు కేటాయించిన పరిధిలో డోర్ టు డోర్ సర్వేను విధిగా నిర్వహించి , ఒక డోర్ నెంబరుపై ఎక్కువమంది ఓటర్లు నమోదు అయిఉంటే పూర్తి స్థాయిలో విచారించి పై వివరాలను సంబధిత ఫార్మ్ ద్వారా ఆఫీస్ కు సమర్పించ వలసిందిగా, సరియైన వివరాలను మాత్రమే నమోదు చేయాల న్నారు. ఎఇఇఆర్ఒలు నిర్మలానంద బాబా, దేవీ కుమారి, దశయ్య, ధనుంజయులు రెడ్డి, శ్రీని వాసులు, ఈ.డి.టి, సూపర్ వైజర్లు ఉన్నారు.

ఎర్రచందనం కేసుల పురోగతిపై సమీక్ష



నెల్లూరు : జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన ఎర్రచందనం కేసులపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నిందితులను అరెస్టు చేసే అంశంలో పూర్తి స్థాయిలో పురోగతి సాధించాలని ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం ఎస్‌పి కార్యాలయం నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి ఎర్ర చందనం కేసుల పురోగతిపై జిల్లాలోని పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఎర్ర చందనం కేసులపై శ్రద్ధ తీసుకోవాలని, ఎర్రచందనం అక్రమ రవాణాకు సంబంధించిన కేసులు దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉండటానికి వీలు లేదన్నారు.

శాంతిభద్రతలకు భంగం కలిస్తే కఠిన చర్యలు

ఎవరైనా.. ఎంతటి వారైనా జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని, అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన నగరంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాలులో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ డిజిపి ఆదేశాలతో కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తూ నేరాలు జరిగిన సందర్భంలో అనుమానితులను, నిందితులను పోలీసులు ఎంత తొందరా అదుపులోకి తీసుకుంటారో ఆదే విధంగా కోర్టుకు పక్కాగా ఛార్జ్ షీట్ దాఖలు చేయడం, సాక్షులను ప్రవేశపెట్టడం వంటివి పూర్తి చేసి త్వరగా నింది తులకు శిక్షపడేలా పోలీసు వ్యవస్థ పనిచేస్తుందన్నారు.

'నారాయణ'లో అత్యవసర సేవలకు ప్రత్యేక విభాగం



ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని నారాయణ హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగంలో నూతనంగా ట్రయేజ్ను సేవలు అందుబాటులోకి తీసుకొచ్చారు. బుధవారం నారాయణ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆ వైద్యశాల అత్యవసర విభాగాధిపతి డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ ప్రమాదకర పరిస్థితిలో రోగులు ఆస్పత్రికి వచ్చినపుడు వ్యాధి తీవ్రతను బట్టి ప్రాధాన్యత క్రమంలో చికిత్స అందించేందుకు ఈ ట్రయేజ్ను ఎంతో ఉపయోగకరమన్నారు. ప్రాణాంతకమైన వ్యాధులను త్వరితముగా గుర్తించి, చికిత్స అందించడం ద్వారా వ్యాధి నయం అయ్యేందుకు, రోగి త్వరగా కోలుకునేందుకు అవకాశాలు ఉంటాయని తెలిపారు. అనంతరం నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వైద్యశాలకు అత్యవసర విభాగం ఎంతో కీలకమన్నారు. నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసులు రెడ్డి, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్, హరీష్, డిప్యూటి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్ కాంత్, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుప్రజ, డాక్టర్ కె. మంజుప్రభ, స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్యులు, హాస్పిటల్ ఏ.జి. ఎం శేఖర్రెడ్డి ఉన్నారు.

ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రభుత్వ ఐటిఐలో (2023-2024) ప్రవేశానికి మిగిలిన ఖాళీ సీట్లకు మూడో విడత ప్రవేశాల కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్.జె .హెచ్.హర్షవర్ధన్ ప్రకటన లో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈనెల 27నసాయంత్రం 3: గంటల లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

క్రీడాకారులు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు :బుధవారం జరిగిన జిల్లా స్థాయి సీనియర్ తైక్వాండో పోటీలలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక అయ్యారని జిల్లా కార్యదర్శి ఎస్‌కె అబ్దుల్ సలాం తెలియజేశారు. బంగారు పతకం సాధించినటువంటి జిల్లా క్రీడాకారులు ఈనెల 26,27తేదిలలో ఈస్ట్ గోదావరి జిల్లాలోని కాకినాడలో జరగబోవు 39వ సీనియర్ బాల బాలికల పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు పి .ప్రశాంత్ బాబు,సిహెచ్. వెంకట ప్రసాద్, సుబ్రహ్మణ్యం ,జమీర్ సలాం పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ దుర్మరణం

గుడ్లూరు : లారీ నడుపుతున్న ఓ డ్రైవరు ప్రమాదవశత్తు లారీ నుంచి కిందప పడటంతో మరో లారీ ఎక్కడంతో అక్కడకక్కడే దుర్మరణం చెందిన సంఘటన గుడ్లూరు మండలం, శాంతి నగర్ దగ్గర జాతీయ రహదారిపై బుధవారం జరిగింది. హైదరాబాదు నుంచి నెల్లూరు వస్తున్నా లారీ శాంతి నగరం దగ్గరకు రాగానే వెనకనే వస్తున్న గ్రానైట్ లారీ ముందు వెళుతున్న లారీని వెనక నుంచి ఢీ కొట్టింది. దీంతో హైదరాబాదు నుంచి వస్తున్న లారీ డ్రైవర్ లారీ లో నుంచి కింద పడిపోయాడు. ఢీ కొట్టిన లారీ ఎక్కడ ఉందో లారీ చక్రాల కిందపడి హైదరాబాదుకు చెందిన జి శ్రీనివాసులు (54) మతి చెందినట్లు గుర్తించిన పోలీసులు లారీ డ్రైవర్ శవాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం కోసం కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చంద్రశేఖర్‌కు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-కందుకూరు : ఎపి పోలీస్ కమ్యూనికేషన్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కందుకూరుకి చెందిన కోలా చంద్రశేఖర్‌కు ఎఎస్ఐ గా ప్రమోషన్ లభించింది. కరోనా లాక్ డౌన్ సమయంలో తన మిత్ర బందంతో కలిసి లాక్ డౌన్ మొత్తం పేదల ఆకలి తీర్చారు. కేవలం ఆకలి తీర్చడమే కాకుండా కొంతమంది కోవిడ్ పేషెంట్లకు సాయం అందించారు. కొంత తన సొంత నిధులతో, మరికొంత మిత్రుల సహాయ సహకారంతో ఎంతోమంది పేదలకు నిత్యవసర సరుకులు, బట్టలు అందజేసి వారి ఆకలి బాధలను చంద్రశేఖర్ తీర్చారు. అటువంటి సేవా గుణం కలిగిన కోలా చంద్రశేఖరకు ఏఎస్ఐగా ప్రమోషన్ రావడం పట్ల తన మిత్రులు, బంధువులు, తోటి ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

25 నుంచి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఈనెల 25 తేదీన కందుకూరు నియోజకవర్గం వలేటివారిపాలెం మండల పరిధిలోని కాకర్ల వారి పాలెం లో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బిఎస్‌పి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేరం సత్యం, కందుకూరు నియోజకవర్గ అధ్యక్షులు బెజవాడ కొండయ్య, బిఎస్‌పి కందుకూరు నియోజకవర్గ కన్వీనర్ గోపి రాజ్ ,బిఎస్పి కందుకూరు పట్టణ నాయకులు పేరాబత్తెన తిరుపతిరావు, వలేటివారిపాలెం మండల నాయకుడు నరేష్ ఉన్నారు.

కార్మికులపై నిర్బంధం సరికాదు : సిఐటియు

ప్రజాశక్తి-కందుకూరు : మున్సిపల్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరి విడనాడాలని కందుకూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు, సిఐటియు నాయకులు ఎస్ఎ గౌస్ కోరారు. దాదాపు మూడు నెలల నుంచి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా అనేకసార్లు అధి.కారులను కలిసినా పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్ర పభుత్వానికి సమస్యల తెలపడం కోసం విజయవాడ కార్యక్రమానికి వెళుతున్న మున్సిపల్ కార్మికులను ముందస్తు నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఇటువంటి చర్యలను ఖండిస్తు న్నామన్నారు.

నేడు గొలగమూడికి 'కాకాణి

వెంకటాచలం : నేడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి మండలంలోని గొలగమూడి వెంకయ్య స్వామిని దర్శించుకుంటారని మంత్రి కార్యాలయ సిబ్బంది బుధవారం వెల్లడించారు. వెంకయ్య స్వామి 41వ ఆరాధ నోత్సవంలో భాగంగా ఏటా ఆనవాయితీ ప్రకారం స్థానిక శాసనసభ్యులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు అందులో భాగంగా ఈ ఏడాది మంత్రి దంపతుల పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు.

ఆంధ్రకేసరి 'టంగుటూరి'కి ఘన నివాళి



నెల్లూరులో టంగుటూరు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్

నెల్లూరు : ఆంధ్రరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శప్రా యులు కలెక్టర్ ఎం హరి నారాయణన్ పేర్కొన్నారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్లో ప్రకాశం పంతులు చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా, స్వాతంత్ర్య సమర యోధులుగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. జెసి కూర్మనాథ్, డి ఆర్ ఓ వెంకటనారాయణమ్మ ఉన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో..

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ధైర్య సాహసాలు, త్యాగనిరతి నేటి తరానికి ఆదర్శనీ యమని నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి తెలిపారు. టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ వికాస్ మర్మత్‌తో కలిసి బుధవారం అయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మేయర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో విశిష్ట వ్యక్తిత్వం కలిగిన ప్రజా నాయకునిగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అగ్ర స్థానంలో నిలుస్తారని, అలాంటి వారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని ఆశయసాధనకు కషి చేద్దా మని తెలిపారు. అదనపు మాట్లాడారు. కార్పొరేషన్ యస్ .ఈ.సంపత్ కుమార్ డిప్యూటీ కమీషనర్ చెన్నుడు, ఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ, మేనేజర్ ఇనాయతుల్లా ఉన్నారు.

జెడ్‌పి కార్యాలయంలో..

ఆంధ్రకేసరి స్ఫూర్తితో ప్రతి ఒక్కరు అభివద్ధి వైపు ఆత్మస్థైర్యంతో అడుగులు ముందుకు వేయాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అరుణమ్మ పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు.

ఎస్‌పి కార్యాలయంలో..

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, దేశభక్తుడు, మేధావి, ప్రజాసేవకుడు, ధీరుడు, కార్యదక్షుడని ఎస్‌పి డాక్టర్ కె. తిరుమలేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం ఆంధ్రకేసరి 152వ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయం నందు టంగుటూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యస్.పి. డాక్టర్.కె. తిరుమలేశ్వర రెడ్డి మాట్లాడారు.


కందుకూరు : ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ప్రకాశం పంతులు రోడ్డు లోని ప్రకాశం పంతులు విగ్రహం వద్ద ఆంధ్ర కేసరి సేవాసమితి బుధవారం పూలమాలలతో నివాళులు సమర్పించారు ఆంధ్ర కేసరి సేవా సమితి అధ్యక్షులు మంచిరాజు. వెంకట మురళీ మోహన్, కమిటీ సభ్యులు, అభిమానులు కే. స్.వెంకటేశ్వర్లు, రావులకొల్లు. బ్రహ్మానందం, నందనవనం రామసుబ్బారావు, పిన్నంరాజు ప్రభాకరరావు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కందుకూరు టిఅర్అర్ జూనియర్ కళాశాలలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ క్రదిరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం జరిగాయి. ప్రిన్సిపల్ కదిరి నాగేశ్వరరావు మాట్లాడారు.

తోటపల్లిగూడూరు :సుప్రసిద్ధ స్వాతంత్ర సమర యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు దిశాలి అని ఎంపిపి ఉప్పల స్వ ర్ణలత పేర్కొన్నారు. బుధవారం ఎంపిడిఒ కార్యాల యంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు జరిగాయి. ఎంపిడిఒ కన్నం హేమలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపిపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వర్ణలత మాట్లాడారు. టంగుటూరి ప్రకాశం పంతులు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, ఇఒ పిఆర్డి నారాయణ రెడ్డి, కార్యా లయం సిబ్బంది ఉన్నారు.



కందుకూరులో..

బంగారు నాణేల లభ్యంపై విచారణ



ప్రజాశక్తి -పొదలకూరు :మండలం చారిత్రక ఆలయాలకు పెట్టింది పేరు.ఇక్కడి ప్రభగిరి పట్నంలో వంద ఆలయాలు ఉన్నట్లు ఇప్పటికే గుర్తించారు. అయితే కాలక్రమంలో కొన్ని ఆల యాలు తెర మరుగుకాగా కొన్ని ఆలయాలు రూపు కోల్పోయి కాలగర్భంలో కలిసిపోయాయి. ఇక్కడ గుప్త నిధులు ఉన్నాయని ఏళ్ల తరబడి ప్రచారం జరుగుతోంది. గుప్త నిధుల కోసం కొం డలు, ఆలయాలను తవ్వేసిన సందర్భాలు ఉన్నా యి.ఇక్కడ తవ్వకాలు జరిపిన వారికి గుప్త నిధుల దొరికాయా లేదా అనేది పెద్ద ప్రశ్న... తాజాగా ఇటీవల మండలంలో ఒక ఘటన జరిగింది.

పొదలకురు మండలం చిట్టెపల్లిలో ముగ్గురు యువకులు తేనె కోసం గ్రామ సమీపంలోని కొండ పై ఉన్న పురాతన అంకమ్మ ఆలయం వద్దకు వెళ్లగా అక్కడ వారికి ఎంతో విలువైన బంగారు నాణేలుతో కూడిన లంకెబిందె మే 7 తేదీన దొరికింది.చిట్టెపల్లికి చెందిన వరుణ్, అజిత్, వెంకటేశ్వర్లు కలిసి తేనె కోసం కొండ మీద ఉన్న అంకమ్మ ఆలయం వద్దకు వెళ్లడంతో అక్కడ రాళ్ల కింద ఇత్తడి బిందె కనిపించింది. అయితే రాళ్లను తొలగించి బిందెను బయటికి తీసిన యువకులు దాన్ని పగులకొట్టి చూడగా బంగారు నాణేలు కనిపించాయి. అయితే నాణేలను చూసి భయపడిన యువకులు గ్రామంలో ఒకరి వద్దకు వెళ్లి బిందెను పూర్తిగా పగులకొట్టి చూడాలని ఇవ్వడంతో బిందెను లోపలికి తీసుకువెళ్లిన వ్యక్తి కాసేపు ఆగి బైటికి వచ్చి బిందెలో ఏమి లేవని బిందె బయట వేయాలని చెప్పాడు. అయితే అప్పటికి బిందెలో దొరికిన నాణేలను ఫోటో తీసిన యువకుడు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో జిల్లా ఎస్‌పిని ఈ నెల 17న కలిశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు విచారించగా వంద గ్రాముల నాణేలను రికవరీ చేసినట్లు తెలుస్తోంది. అయితే బిందెలో దొరికిన నాణేలు మూడు కేజీలకు పైగా ఉంటాయని రూ. కోట్ల విలువ చేస్తాయని స్థానికులు చెప్పుకుం టున్నారు. ఈ క్రమంలో ఎస్‌పి తిరుమలేశ్వర్ రెడ్డి స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపితే విలువైన నాణేలు బయటికి వస్తాయని చెబుతున్నారు. దొరికిన బంగారు నాణేలు ఏ శతాబ్దంకి చెందినవో తెలియదు కానీ వాటిపై తాజ్ మహల్ పదాలు వచ్చేలా గోల్డ్ మోహర్ షాజహాన్ పదాలు వచ్చేలా ఉర్దూలో రాసి ఉన్నాయి. ఫిర్యాదు చేసిన తమపై నాణాలు అమ్ముకున్న వ్యక్తులు కక్ష కట్టి ఉన్నారని, అధికారులు తమకు రక్షణ కల్పించాలని వారు కోరుతున్నారు.

'సోమిరెడ్డి' ప్రత్యేక పూజలు



ప్రజాశక్తి -వెంకటాచలం : ఆంధ్రప్రదేశ్‌కు పూర్వ వైభవం రావాలని కోరుకున్నట్లు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గోలగముడి వెంకయ్య స్వామిని ఆరాధన మహోత్సవాల సందర్భంగా బుధవారం ఆయన ఆలయాన్ని దర్శించు కున్నారు. ఆయనకు ఆలయ ఇఒ పి.బాలసుబ్రహ్మణ్యం ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆయనతోపాటు మామిడిపల్లి శ్రీనివాస నాయుడు వెంకటేష్ నాయుడు, రాధాకష్ణ నాయుడు, నాగార్జున రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్టేషన్‌లో డిఎస్‌పి తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న డిఎస్‌పి

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలను కాపాడాలని కందుకూరు డిఎస్‌పి రామచంద్ర చెప్పారు. బుధవారం ఆయన లింగసముద్రం పోలీస్‌స్టేషన్‌ను తనీఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. సాధారణ తనిఖీల్లో భాగంగా వచ్చినట్లు తెలిపారు. రికార్డులను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకున్నట్లు చెప్పారు. లింగసముద్రంలో మొరాయించిన సిసి కెమెరాలను వెంటనే మరమ్మత్తులు చేయించాలని చెప్పారు. అవసరమైతే సిసి కెమెరాలను పెంచాలని ఎస్ఐ ఎం.బాజిబాబుకు సూచించారు. రాత్రి సమయాల్లో నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని చెప్పారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని అన్నేబోయినపల్లి మన్నేరు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న తొమ్మిది ట్రాక్టర్లను సెబ్ ఎస్ఐ డి.మౌలాలి బుధవారం తెల్లవారు జామున అదుపులోకి తీసుకుని పోలీస్టేషన్‌కు తరలించారు. కందుకూరు సెబ్ సిఐ డి.వెంకటేశ్వర్లుకు వచ్చిన సమాచారం మేరకు మన్నేరుకు రావడంతో అక్కడ ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్లను, తొమ్మిది మంది డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు.సెబ్ సిఐ ఇచ్చిన స్పెషల్ రిపోర్టు మేరకు లింగసముద్రం ఎస్ఐ ఎం.బాజిబాబు ట్రాక్టర్ డ్రైవర్ల పై కేసు నమోదు చేశారు.

ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ



ఎస్ఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న బాజిబాబు


ప్రజాశక్తి - లింగసముద్రం

లింగసముద్రం పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా ఎం.బాజిబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న ఆవుల వెంకటేశ్వర్లు సిఐగా పదోన్నతి రావడంతో నెల్లూరు వెళ్లారు. నెల్లూరు దర్గామిట్ట పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న బాజిబాబును లింగ సముద్రం ఎస్ఐగా బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయనున్న కలిసిన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను పర్యవేక్షించడానికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.

లబ్ధిదారులకు సూచనలు

ప్రజాశక్తి - లింగసముద్రం

లింగసముద్రంలోని సచివాలయం-1లో బుధవారం హౌసింగ్ లబ్ధిదారులతో సమావేశం జరిగింది. డిఎల్‌డిఒ పద్మావతి మాట్లాడుతూ అందరూ గృహాలను నిర్మించుకోవాలని చెప్పారు. ప్రభుత్వ నుంచి అందే వాటి వివరాలను లబ్ధిదారులకు వివరించారు. త్వరగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. హౌసింగ్ డిఈ శ్రీని వాసులు, ఎంపిడిఒ శేషుబాబు, వైసిపి కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి,సర్పంచ్ రాఘవులు, హౌసింగ్ ఏఈ వెంకటేష్,వర్క్ ఇన్స్పెక్టర్ నిర్మల,సచివాలయం సిబ్బంది



సమావేశంలో పాల్గొన్న అధికారులు

ర్యాంకులు సాధించేలా బోధించాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు జిల్లా ర్యాంకులు సాధించేలా బోధన అందించాలని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధ వారం మండల పరిధిలోని జిల్లా ఉన్నత పాఠశాల వెంగళరావు నగర్ పాఠశాలను సందర్శించారు. ప్రధానోపాధ్యాయురాలు షహనాజ్‌బేగం, ఉపాధ్యాయులున్నారు.

వినియోగదారుల సమస్యలపై చర్చ

ప్రజాశక్తి-కావలి : జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఎపి డిప్యూటీ చైర్మన్ వినుకొండ మాధురిని మాజీమున్సిపల్ చైర్మన్ ప్రజావైద్యులు గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడును మర్యాదపూర్వకంగా కలుసుకొని యోగ క్షేమాలు గురించి ఆరాదీశారు. వినియోగదారుల పలు సమస్యపై చర్చించారు. తదుపరి డాక్టర్ పేదలకు అందిస్తున్న వైద్య సేవల గురించి తెలుసు కొని సంతృప్తి వ్యక్తం చేశారు.

రూ.5వేలు అందజేత

ప్రజాశక్తి-కావలి : కొనదిన్నె గిరిజన కాలనీలో నివాసముంటున్న నిరుపేద మానికల అజయ్ (23) లివర్ వ్యాధితో బాధపడుతూ మంగళవారం అకాలమరణం చెందాడు. అతని అంత్యక్రియల కోసం బుధవారం సంయుక్త సేవాసంస్థ సభ్యులు రూ.5వేలు అందజేశారు. సంస్థ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, ఎమ్.అజిత్ బాబు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని నగదును బాధితుడి అన్నకు అందజేశారు. సంస్థసభ్యులు శాంతివర్ధన్, కె.శ్రీనివాస రావు, అంజాద్ ఆలీ, షేక్.మంజాన్ బీ, కవిత, సాయి సౌమ్య రెడ్డి, మానస, లిఖితలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

యూత్ కేర్ టేకర్‌గా రఘువర్మ

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గం జనసేన పార్టీ యూత్ కేర్ టేకర్‌గా పోకల రఘువర్మ (చంటి)ని బుధవారం నియమించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారం అందే విధంగా యువతకు చేయూతనిస్తూ, వారికి దిశానిర్దేశం చేస్తూ రాబోయే రోజుల్లో జనసేనలో యువతను బలోపేతం చేసి తద్వారా పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా యూత్ కేర్ టేకర్‌గా బాధ్యతలు తీసుకున్న పోకల రఘువర్మ (చంటి)కి శుభాకాంక్షలు తెలిపారు. టౌన్ అధ్యక్షుడు పొబ్బా సాయి, నాగార్జున, ఆలా శ్రీనాథ్, ప్రవీణ్, సుధీర్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

'హెల్పింగ్ హ్యాండ్స్' చేయూత

ప్రజాశక్తి-కావలి : స్థానిక వెంగళరావు నగర్‌లో దాదాపు ఒక సంవత్సరం నుంచి ఆవు కాలు దెబ్బతిని రక్తస్రావం జరుగుతూ నడవలేక ఇబ్బంది పడుతూ ఉందని స్థానికులు బుధవారం హెల్పింగ్ హ్యాండ్ టీమ్ వి.ఎం.ఎస్.ఆర్. మాలికి సమా చారం అందించారు. వెంటనే 1962 పశుసంవర్ధక శాఖ వారికి ఫోన్ చేయగానే 10 నిమిషాల్లో సంఘటన స్థలానికి మొబైల్ వాహనం వచ్చి ఆవుకి ట్రీట్మెంట్ అందించారు. టీం సభ్యులు కోవెలంపాటి హరీష్ కుమార్, అవేర్ కుమార్, వీరాచారి, గని భాష, సోమిశెట్టి బ్రహ్మయ్య పాల్గొని ఆవుకు శస్త్ర చికిత్స చేశారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : శాంతిభద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు అని నూతన ఎస్ఐ వీరేంద్రబాబు హెచ్చరించారు. బుధవారం ఇందుకూరుపేట ఎస్ఐగా వీరేంద్రబాబు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన, ఈవ్‌టీజింగ్ వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు గురవుతారని తెలిపారు. మండల ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

ఈకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి-ఉదయగిరి : పిఎం కిసాన్ పథకానికి రైతులు ఈకెవైసిసి రైతు భరోసా కేంద్రాల్లో తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ అధికారి ఇన్‌ఛార్జి ఎడిఎ చెన్నారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎడిఎ కార్యాలయంలో విఎఎలు, విహెచ్ఎలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతు వేసిన ప్రతి పంటను ఈ-పంటలో నమోదు చేయాలని సూచించారు. వ్యవసాయ అధికారి ఆంజనేయనాయక్, హార్టీకల్చర్ సిబ్బంది, విఎఎలున్నారు.

గృహ నిర్మాణాలు పరిశీలన



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని వాసిలి గ్రామంలో "పేదలందరికీ ఇళ్ళు" పథకం ద్వారా నిర్మాణంలో ఉన్న గృహాలను బుధవారం ఎంపిడిఒ, అసిస్టెంట్ ఇంజనీరు (హౌసింగ్) వారు పరిశీలించారు. ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ వాసిలి గ్రామంలో హౌసింగ్ లే అవుట్‌లో మొత్తం 19 గృహ నిర్మాణాలు వివిధ దశలలో వున్నాయని త్వరలోనే పూర్తి చేయిస్తామని తెలిపారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ అందరూ లబ్ధిదారులను ప్రోత్సహించి త్వరగా ఇళ్ళు పూర్తి చేసుకునే విధంగా చర్యలు తీసుకో వాలని కోరారు. కాంట్రాక్టర్ దశరథారామిరెడ్డి, లబ్ధిదారులున్నారు.

డీజిల్ పట్టివేత

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం నాగులవరంలో డీజిల్‌ను అక్రమంగా రవాణా చేస్తున్న ట్యాంకర్‌ను ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు సివి మాణిక్యరావు, తహశీల్దార్ కృష్ణప్రసాద్, కావలి సివిల్ సప్లయి డిప్యూటీ తహశీల్దార్ వెంకటరామిరెడ్డి సిబ్బందితో కలిసి బుధవారం పట్టుకుని అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 1000 లీటర్ల డీజిల్, అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో నాగులవరం గ్రామం సమీపంలో పట్టుకొని సీజ్ చేసి, కేసు నమోదు చేశామని తెలిపారు. ఇన్స్‌పెక్టర్ సిబ్బంది, ఎస్ఐ శేఖర్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాంటేషన్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : అటవీ శాఖ రేంజ్ పరిధిలోని కంపా స్కీం కింద చేపట్టిన ప్లాంటేషన్ పనులను స్టేట్ విజిలెన్స్ డిఎఫ్ఒ రవిశంకర్ శర్మ బుధవారం తనిఖీ చేశారు. రేంజ్ పరిధిలోని ఉదయగిరి దుత్తలూరు మండలాల్లోని ఎర్రబల్లి, ఉసిరి, వేప, నేరేడు, వివిధ రకాల మొక్కల ప్లాంటేషన్ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో రేంజ్ అధికారి ఉమామహేశ్వర రెడ్డి, విజిలెన్స్ రేంజ్ అధికారి శంకరయ్య, దుత్తలూరు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ టి.శ్రీనివాసులు, సెక్షన్ ఆఫీసర్ బి.శ్రీనివాసులు, బీట్ ఆఫీసర్లు ఓం ప్రకాష్, ప్రసాద్, లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

ఎస్ఐకు అభినందనలు

ప్రజాశక్తి-జలదంకి : జలదంకి మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఆదిలక్ష్మిని స్థానిక పోలీస్ స్టేషన్ లో కేశవరం పంచాయతీ వైసిపి నేతలు మాజీ సర్పంచ్ గట్టె బ్రహ్మయ్య, మాజీ వైస్ సర్పంచ్ చెన్నారెడ్డి లోకేష్ రెడ్డి, మేకల బాలకృష్ణ నాయుడు, మేకల శ్రీనివాసులు నాయుడు, దివి కొండలరావు అమావాస్య మహేశ్వరరావు లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

పెంచలస్వామి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని దేపూర్ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ హనుమాన్ భక్త పెంచల స్వామి ఆలయంలో నూతనంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పెంచలనాయుడు, భాస్కరనాయుడు ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమంలో మాజీ జెడిపిటిసి సభ్యులు, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, పట్టణ వైసిపి కన్వీనర్ ఎల్లారెడ్డి ఆనందరెడ్డి, బిజెపి నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు పిడివిటి వెంకటేశ్వర్లు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని నార్లపూడి గ్రామంలోని గొల్లపాలెం చెందిన మడపర్తి అంజయ్య (42) 20వ తేదీ అనారోగ్యంతో మరణించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైయస్సార్ బీమా పథకంలో భాగంగా కుటుంబ యజమాని మరణించడంతో మృతిని భార్య మడపర్తి సుభాషిణికి తక్షణ ఆర్థికసాయం కింద రూ.10వేలు పంచాయతీ కార్యదర్శి వర్షపాల్ సచివాలయ సిబ్బందితో కలిసి అందజేశారు. కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ కృష్ణ, స్థానిక వైసిపి నాయకులు చెల్లా వెంకటేశ్వర్లు, బిల్ కలెక్టర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులపై దాడులు

ప్రజాశక్తి-కలిగిరి : మండల కేంద్రమైన కలిగిరి, క్రాకుటూరు గ్రామంలో బుధవారం బెల్టు షాపు నిర్వాహకులపై పోలీసులు దాడులు నిర్వహించారు. కలిగిరిలో 30 సీసాలు, క్రాకుటూరులో 44 సీసాలు పట్టుకొని స్వాధీనం చేసుకొని బెల్టు షాప్ నిర్వహి స్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సూర్యప్రకాష్ రెడ్డి తెలిపారు.

గిరిజన కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : నగర పంచాయతీలోని మారెడ్డి కాలువ డంపింగ్ యార్డు వద్ద ఇటీవల గుడిసెలు అగ్ని ప్రమాదానికి గురై, నిరాశ్రయులైన ఆ గిరిజన కుటుంబాలను బుధవారం బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు పరామర్శించి ధైర్యం చెప్పారు. కాలిపోయిన గిరిజన కుటుంబాలకు, ప్రభుత్వంతో పోరాడి పక్కా గృహాలు నిర్మించే విధంగా కృషి చేస్తామన్నారు. జిల్లా అధ్యక్షులు చల్లా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రేపు కొండబిట్రగుంటకు ప్రత్యేక బస్సు

ప్రజాశక్తి-కావలి : శ్రావణ శుక్రవారం సందర్భంగా కొండబిట్రగుంటకు ప్రత్యేకంగా బస్సును ఏర్పాటు చేస్తున్నామని ఎపిఎస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. "వరమహాలక్ష్మి వ్రతం", "సామూహిక కుంకుమార్చన" లో పాల్గొనే భక్తుల, మహిళల సౌకర్యార్థం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామాల్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ మేరకు ఈ సర్వీస్ ఏర్పాటు చేశామన్నారు.

విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి : సిపిఎం

ప్రజాశక్తి-అనంతసాగరం



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

మండలంలో విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, పెరిగిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ ఏఈ అందు బాటులో లేకపోవడం వల్ల విద్యుత్ సీనియర్ ఎస్ఎల్ రాంబాబుకు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ విపరీత మైన విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కోతలను తగ్గించి, విద్యుత్ ఛార్జీలపై ఉన్న ట్రూఅప్ ఛార్జీలను, యూజర్ ఛార్జీ లను, ఎత్తివేసి విద్యుత్ ఛార్జీలు తగ్గించాల న్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అధిక భారాలు మోపుతూ విపరీతమైన విద్యుత్ ఛార్జీలు పెంచి అంతేస్థాయిలో విద్యుత్ కోతలు కూడా విధించడం సిగ్గుచేటన్నారు. విద్యుత్ పనిపై ఆధారపడి అనేక కుటుంబాలు జీవిస్తున్నా యని తెలిపారు. విద్యుత్ కోతల వల్ల వారు ఉపాధి కోల్పోతున్నారన్నారు. రాత్రుల్లో విద్యుత్ కోతలు ఉండడం వల్ల పసిపిల్లలు, వృద్ధులు ఉక్కపోత, దోమల వలన నిద్రలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట ఎల్‌సిలు ఇవ్వొద్దని విద్యుత్ ఏఈని కోరారు. ఎస్‌డి సందాని, ఎస్‌కె మస్తాన్ షరీఫ్, ఎస్‌కె ఖాజా రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు నాయకులకు నోటీసులు

ప్రజాశక్తి-కావలి రూరల్




నోటీసులు అందజేస్తున్న పోలీసు

తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి గురువారం సిఐటియు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లనివ్వకుండా కావలి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తురక సీనయ్యకు ఆర్‌టిసి బస్టాండ్ వద్ద పోలీసులు ముందస్తు నోటీసులు అందజేశారు. మున్సిపల్ కార్మికులకు పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్ రావు, బి.కిష్టయ్య, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించ కుండా గత 4 సంవత్సరాలుగా కాలయాపన చేస్తుందన్నారు. గత్యంతరం లేని పరిస్థితిలో కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పుకునేందుకు చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఆ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పోలీస్ యంత్రాంగాన్ని అడ్డు పెట్టుకొని కార్మికులకు ముందస్తు నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని, తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి చర్యలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని అక్రమ ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని తెలియజేశారు. చలో విజయవాడ కార్యక్రమం తప్పకుండా విజయవంతం అవుతుందన్నారు.

నేడు చలో విజయవాడ

- మున్సిపల్ కమిషనర్‌కు అర్జీ ఇస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-కావలి రూరల్



అర్జీని అందజేస్తున్న సిఐటియు నాయకులు

సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కు అర్జీని అందజేశారు. ఈ మేరకు గురువారం సిఐటియు కార్మికులు పనులు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని, ఆప్కాస్ విధానాన్ని రద్దు చేయాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, డైలీ కార్మికులను అవుట్‌సోర్సింగ్‌లో చేర్చాలని, క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 వేతనం ఇవ్వాలని ఇంకా అనేక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.కిష్టయ్య, యూనియన్ నాయకులు తురక సీనయ్య, జలదంకి బాబు, కె.శివకోటయ్య, తదితరులు పాల్గొన్నారు.


కన్నబాబు జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర టిడిపి ఆర్గనైజర్ సెక్రెటరీ ఆత్మకూరు నియోజకవర్గం సీనియర్ టిడిపి నేత గూటూరు మురళి కన్నబాబు జన్మదినం సందర్భంగా వారి అభిమానులు, పార్టీ నేతలు ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్‌లోని పాత ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో భారీగా బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి చంద్రా వెంకట సుబ్బానాయుడు, జిల్లా కార్యదర్శి రావిపెంచల్ రెడ్డి, ఎఎస్‌పేట మండల అధ్యక్షులు అబ్బూరి రమేష్ నాయుడు, అనంతసాగరం మండల అధ్యక్షుడు సడ్డా రవీందర్ రెడ్డి, చేజర్ల మండల ప్రధాన కార్యదర్శి రావి లక్ష్మీనరసారెడ్డి, మంతు వెంకటేశ్వర్ రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు చీర్ల వెంకటేశ్వర్లు యాదవ్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొర్రపాటి మంజులానాయుడు, మాజీకౌన్సిలర్ షేక్.ఖాదర్‌బాషా, తదితరులున్నారు.

ఇంటింటికి సంక్షేమ పాలన

ప్రజాశక్తి-కావలి



పూలవర్షంతో ఎంఎల్‌ఎకు స్వాగతం చెబుతున్న మహిళలు

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సుపరిపాలనతో ఇంటింటికి అందించిన సంక్షేమ పాలనకు గడపగడపలోనూ తమకు ఆప్యాయత లభిస్తుందని ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి తెలిపారు. పట్టణం లోని 29వ వార్డులో బుధవారం "గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం" 169వరోజు నిర్వహిం చారు. వార్డుకు విచ్చేసిన ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి 29వ వార్డ్ ఇన్‌ఛార్జి పెనుమల్లి అశోక్ ఆధ్వర్యంలో వైసిపి నాయకుడు లెక్కల మురళి మోహన్ రెడ్డి, వింతా ప్రభాకర రెడ్డి, కూరపాటి కృష్ణారెడ్డిలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్ద ప్రజలు ఎంఎల్‌ఎ రామిరెడ్డికి ప్రతి గడపలోనూ ఆప్యాయత చూపుతూ మహిళామణులు పూల వర్షం కురిపిం చారు. హారతులు అందజేసి, వీర తిలకం దిద్ది, స్వాగతం పలికారు. 29వ వార్డు ప్రజలు ఎంఎల్‌ఎ కు ప్రతి గడపలోనూ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఇంటింటికి వెళ్లి, ప్రజా సమ స్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, అమరా వేదగిరి సుబ్బారాయుడు గుప్తా, తిరివీధి ప్రసాద్, గంధం ప్రసన్నాంజనేయులు, కనుపర్తి రాజశేఖర్, కుందుర్తి శ్రీనివాసులు, శ్రీనివాసులు రెడ్డి, కామయ్య, పులి రజిని, నాయుడు రామ్ ప్రసాద్, పరుసు మాల్యాద్రి, మున్సిపల్ కమిషనర్ కిరణ్, మెప్మా సిబ్బంది, సచివాలయసిబ్బంది, గుర్రం వెంకటేశ్వర్లు(జి.వి.), సలీమ్‌బేగ్, తదితరులున్నారు.

అర్హులకు పెన్షన్ మంజూరు

ప్రజాశక్తి-ఉదయగిరి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే నూతన పెన్షన్ అందుతుందని ఎంపిడిఒ మల్లికార్జున, ఇఒపిఆర్‌డి నరసయ్య తెలిపారు. బుధవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో శకునాలపల్లి గ్రామ 12 సచివాలయంలో వారు పకడ్బంధీగా దరఖాస్తులను పరిశీలించారు. శకునాలపల్లి 5 గ్రామ సచివాలయంల పరిధిలోని వైఎస్ఆర్ పెన్షన్ మంజూరైన కొత్త పెన్షన్ల దరఖాస్తుదారుల ధృవపత్రాలను ఇఒపిఆర్‌డి ఆర్.నరసయ్య, జూనియర్ అసిస్టెంట్ సమద్ తనిఖీ చేసి లబ్ధిదారుల వివరాలు అర్హతలు యాప్‌లో నమోదు చేశారు. ఈ తనిఖీలో శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి పార్టీలకతీతంగా అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ లబ్ధి పొందాలని సూచించిన విధంగా క్షేత్రస్థాయి సిబ్బంది కృషి చేయాలని కోరారు. శకునాలపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని లబ్ధిదారులకు కూడా సంక్షేమ పథకాలు అందేలా సిబ్బంది కృషి చేయాలని ఆయన కోరారు. 12 సచివాలయంలో 127 పెన్షన్లు మంజూరు కాగా అందరూ ముగ్గురు మరణించారని మిగిలిన వారి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో వెల్ఫేర్ అసిస్టెంట్లతో అర్హత ఉన్న వారు లబ్ధి పొందేలా ఎంపిడిఒ, ఇఒపిఆర్‌డి ఆర్న.రసయ్య పరిశీలించామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కరిము ల్లా చంద్రశేఖర్ రెడ్డి, చిన్నబాబు, నాగూర్ బీ, వెల్ఫేర్ అసిస్టెంట్లు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

మండపం నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-సంగం

మండలంలోని అమరపనాయుడు కండ్రిక గ్రామంలో నాలుగు కాళ్ల మండపం నిర్మాణానికి బుధవారం మాజీ ఎంపి లగడపాటి రాజగోపాల్ తల్లి లగడపాటి రామలక్ష్మమ్మ భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని మహాలక్ష్మమ్మ అమ్మవారి చెట్టు వద్ద రూ.3.50 లక్షల స్వంత నిధులతో నిర్మాణం చేపట్టనున్న నాలుగు కాళ్ల మండపానికి కుటుంబ సభ్యులతో కలిసి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో స్థానికులు బాణా శ్రీనివాసులు రెడ్డి, తదితరులున్నారు.

వ్యవసాయ కార్యాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-సంగం

స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు తనిఖీ చేసి, పలు రికార్డులు పరిశీలించారు. పిఎం కిసాన్, ఈ క్రాప్ బుకింగ్ వివరాల గురించి వ్యవసాయ అధికారిని అడిగి తెలుసుకున్నారు. రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. పిఎం కిసాన్ కోసం రైతులు తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలన్నారు.

ఎంపిడిఒగా శ్రీదేవి బాధ్యతలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : వరికుంటపాడు ఎంపిడిఒగా చేవూరి శ్రీదేవి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతక ముందు ఆమె బోగోలు ఎంపిడిఒ కార్యాలయంలో ఇఒపిఆర్‌డిగా పనిచేస్తూ జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాలతో ఉద్యోగోన్నతిపై వరికుంట పాడుకు వచ్చారు. అన్ని శాఖలతో సమన్వయంగా అభివృద్ధి పనులు చేసేలా చూస్తానని తెలిపారు.

కొత్త మీటర్ల ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని విద్యుత్ వినియోగదారులు పాత మీటర్ల స్థానంలో తప్పనిసరిగా కొత్త మీటర్లను ఏర్పా టు చేసుకోవాలని వరికుంటపాడు విద్యుత్ శాఖ ఏఈ ఖుద్దుష్ భాషా తెలిపారు. వినియోగదారులు గమనిం చి తప్పనిసరిగా కొత్త మీటర్లను ఏర్పాటు చేసుకునేందుకు తమ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఏరులై పారుతున్న మద్యం

- నిద్రమత్తులో ఎక్స్ఛేంజ్ శాఖ

ప్రజాశక్తి-దగదర్తి : ప్రతి గ్రామంలో మద్యం ఏరులై పారుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని మండల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో రెండు లేదా నాలుగు బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం దారుణమని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్యం వల్ల కుటుంబం నడిరోడ్డుపై పడే పరిస్థితి ఏర్పడిందంటున్నారు. కుటుంబం నడవాలంటే చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మగాళ్లు రోజు పనికి పోతే కానీ పొట్ట గడవడం కష్టంగా మారిన తరుణంలో వచ్చిన కూలి మద్యానికి ఖర్చు పెట్టడంతో కుటుంబ పోషణ జరిగేది చాలా కష్టంగా తయారైందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో బెల్ట్ షాపులపై అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేశారని ఆ భయంతోనే గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహించాలన్న భయపడేవారన్నారు. ఇప్పుడు వైసిపి ప్రభుత్వంలో మద్యాన్ని ప్రభుత్వం నడపడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకూడదని ఉద్దేశంతో ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు చేయడం లేదని వారంటున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు నిద్రమత్తును వీడి బెల్ట్ షాపులపై దాడులు చేసి బెల్ట్‌షాపు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవా లని వారు హెచ్చరించారు. ఎక్సైజ్ అధికారి, వివరణ కోరగా గ్రామంలో తిరుగుతున్నామని తెలిపారు.

పారిశుధ్య పనులు నిర్వహించాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : సుబ్బారెడ్డి నగర్ 15 వార్డులో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందంటూ వచ్చిన మీడియా కథనాలపై నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ శుభ్రంగా ఉండేలా నిరంతరం షిఫ్ట్ సూపర్‌వైజర్ పర్యవేక్షణ ఉండాలన్నారు.

ఇస్మాయిల్ కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : 4వ సచివాలయం పరిధిలోని 7వార్డులో ఉన్న పఠాన్ ఇస్మాయిల్ ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా కింద రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. 7వ వార్డ్ కౌన్సిలర్ షేక్.షకీలా, వైసిపి నాయకులు షేక్.అల్లాభక్షు సచివాలయం సిబ్బంది ఆర్థికసాయాన్ని అందించారు. ఇస్మాయిల్ కుటుంబానికి ఆదుకున్న, ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డికి, కౌన్సిలర్ షేక్ షకీలాకి, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని దామె గుంట గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక కార్యక్రమ జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాపై అవగాహన

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న షేక్ ఖాదర్‌బీ

శ్రీ చైతన్యడిగ్రీ కళాశాలలో బుధవారం "మానవ అక్రమ రవాణా"పై అవగాహన" హ్యూమన్ చైన్ "యాక్టివిటీ" గురించి సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా "ప్రియదర్శిని మహిళామండలి" నిర్వాకురాలు షేక్ ఖాదర్‌బీ మాట్లాడుతూ అన్ని రకాల దోపిడీలను నిరోధించటానికి మహిళలు, పిల్లలు హెల్ప్, లైన్ల గురించి తెలుసుకోవాలన్నారు. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ 2022 ప్రకారం సెక్స్, శ్రమ, అవయవాలు, బలవంతపు వివాహాలు, గృహ దాస్యం కోసం దోపిడీతో సహ ప్రపంచవ్యాప్తంగా 49.6 మిలియన్ల మంది ఆధునిక బానిసత్వం వివిధ రూపాల్లో చిక్కుకున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి 150మందిలో ఒకరు ఈ రోజున ఆధునిక బానిసత్వంలో చిక్కుకుంటున్నారన్నారు. క్రైం ఇన్ ఇండియా ప్రకారం 2021 లో ప్రతిరోజూ 8 మంది పిల్లలు భారతదేశంలో అక్రమ రవాణాకు గురయ్యారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫిబ్రవరి 2023 నాటికి ఎపి అంతటా 17 జిల్లాలో పోలీస్ కమిషనర్లు, పోలీసు సూపరింటెండెంట్లు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లు అధిపతుల పర్యవేక్షణలో 285 మంది పిల్లలను బాలకార్మికుల నుండి రక్షించినట్లు సిఐడి పోలీసు సూపరింటెండెంట్ కె.జి.వి.సరితా (దిహిందూ, టైమ్స్ ఆఫ్ ఇండియా) ఆధునిక బానిసత్వానికి వ్యతిరేక పోరాటంలో ఏ.21 అనే ఒక అంతర్జాతీయ ఎన్‌జిఒతో ఈ కార్యక్రమం ౹అంతర్జాతీయంగా 50 దేశాలలో 500 ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించబడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ భాషా, ప్రియదర్శిని మహిళా మండలి నిర్వాహకులు షేక్ ఖాదర్‌బీ, సంయుక్త సేవాసంస్థ జి.సురేంద్ర, ఎంపిజె.రఫీ అహమ్మద్, జాగో సేవాసంస్థ జమీర్, ప్రోగ్రాం ఆఫీసర్ పి.వి.సాయి తేజ, ఫిజికల్ డైరెక్టర్ కే.తిరుపాల్, ఆపద్బాంధవ సేవాసంస్థ డి.మధుసూధన రావ్, అపర ఘంటశాల ఎస్.రామచంద్రరావు, విద్యార్థులున్నారు.

బాల్యవివాహాల నివారణపై సదస్సు

ప్రజాశక్తి-కావలి రూరల్ : రుద్రకోట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సిడిపిఒ సౌజన్య, సూపర్‌వైజర్ కృపమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్ కిషోర్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీనివాసులు రెడ్డికి సన్మానం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూని యర్ సహాయకులుగా పని చేస్తూ సీనియర్ సహాయకు లుగా ఉద్యోగోన్నతి పొంది చేజర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి బదిలీపై వెళ్లిన జి.శ్రీనివాసులు రెడ్డికి వీడ్కోలు పలుకుతూ ఎంపిడిఒ, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శు లు, సచివాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. విస్తరణ అధికారి శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శులు భాస్కరరావు, ఆనంద్, కార్తీక్, నరసింహులు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, టైపిస్ట్ రామకృష్ణ తదితరులున్నారు.



పలుచోట్ల ప్రకాశం పంతులు జయంతి

ప్రజాశక్తి-ఉదయగిరి : ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను బుధవారం మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల అసోసియేషన్ డీన్ డాక్టర్ కరుణాసాగర్, తహశీల్దార్ జగదీష్ బాబు, ఎంపిడిఒ మల్లికార్జున ఘనంగా నిర్వహించారు. స్థానిక మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల తహశీల్దార్ ఎంపిడిఒ కార్యాలయంలో వారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అందరికీ స్వీట్లు, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ గౌస్ మొహిదీన్, తహశీల్దార్ మండల అభివృద్ధి కార్యాలయం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడిఒ కార్యాలయం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో టంగుటూరి ప్రకాశంపంతులు జయంతి సందర్భంగా మండల వైసిపి మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, తహశీల్దార్ ఆనంద్ రావు, ఎంపిడిఒ మస్తాన్ ఖాన్, గ్రంథాలయాధికారి నారాయణరావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడిఒ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశంపంతులు జయంతిని ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ కరుణకుమారి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎఒ సుభద్ర, సిబ్బంది పాల్గొన్నారు. **ఎంపిడిఒ కార్యాలయంలో** ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి శ్రీనివాసులు ఉన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిషత్ కార్యాలయంలో ట్రైనీ కలెక్టర్ వి.సంజనసింహ టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీదేవి, ఎంపిపి శశిరేఖ, సబ్ రిజిస్టర్ ప్రసన్నలక్ష్మి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయవంతంపై సంబరాలు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలోని వికాస్ స్కూల్‌లో వికాస్ స్కూల్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వికాస్ స్కూల్‌లో విద్యార్థులకు చంద్రయాన్-3 లాండర్ చంద్రుడిపై దిగడాన్ని ఎల్ఇడి స్క్రీన్ ద్వారా చూపించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు వేము పెంచలయ్య, సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ శాస్త్రజ్ఞుల మేధాశక్తితో బుధవారం చంద్రుని చెంతకు సురక్షితంగా సాటిలైట్ లెండర్ దిగడం జరుగగా ఇస్రో శాస్త్రజ్ఞులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు శాస్త్రీ ఆలోచన కలిగి వైజ్ఞానికంగా ఉండే విషయాలపై ఆసక్తి కలిగి ఉండాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైజ్ఞానిక రంగంవైపు చూస్తున్నాయని, రెండుసార్లు విఫలం చెందిన చంద్రయాన్‌ను విజయవంతంగా చంద్రుని దింపిన ఇస్రో శాస్త్రవేత్తల కృషిని అభినందించాలన్నారు. కార్యక్రమంలో వికాస్ స్కూల్ కరెస్పాండెంట్ ఖాదర్ వలీ, వికాస్ స్కూల్ డైరెక్టర్ జిలాని, ఖాజావలి వికాస్ స్కూల్ హెడ్మాస్టర్ ప్రసాద్, టీచర్లు అన్వర్, శ్రీనివాసులు, అరుణ్, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : చంద్రయాన్-3 చంద్రమండలంపై విజయవంతంగా దక్షిణధృవంపై ల్యాండ్ కావడంతో నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై నాలుగు రోడ్ల కూడలిలో యువకులు కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రయాన్-3 విజయవంతం కావడంతో ప్రపంచవ్యాప్తంగా దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయి. అక్కడ ఎన్నో ప్రయోగాలు చేయనున్నారు. ఈ చంద్రయాన్ ప్రయోగం విజయవంతం కావడంతో భారత దేశచరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిందన్నారు. నాలుగేళ్ల కఠోర దీక్ష ఫలించిందన్నారు. కార్యక్రమంలో మాడుపూరు సుబ్బరాయుడు, హరీష్, సురేష్, సిద్దయ్య, ఇశ్రాయేలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : చంద్రుడిపై విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా చంద్రమండలంపై ల్యాండ్ కావడాన్ని నెల్లూరు మాజీ పార్లమెంటు సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి తన స్వగ్రామం బ్రాహ్మణపల్లిలోని టీవీలో వీక్షిస్తూ, హర్షధ్వానాలు వ్యక్తం చేసి శాస్త్రవేత్తలు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశప్రజలు గర్వించదగ్గ మహా సంతోషంగా ఉందని తెలిపారు. అంతరిక్ష పరిశోధనలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నేల శ్రీహరికోట నుంచి ప్రయోగించిన చంద్రయాన్-3 విజయవంతం కావడంపై భారత్ ఘనవిజయం సాధించిందని దేశప్రజలకు అభినందనలు తెలిపారు.

శాస్త్రవేత్తలకు వేమిరెడ్డి అభినందనలు



ప్రజాశక్తి-నెల్లూరు : చంద్రయాన్ -3 ప్రాజెక్టు విజయవంతమైన నేపథ్యంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇస్రో శాస్త్రవేత్తలకు, ఉమ్మడి జిల్లాకు గర్వకారణమైన షార్ కేంద్రం శాస్త్రవేత్తల బృందానికి అభినందనలు తెలియజేశారు. ఈ ప్రాజెక్టు సక్సెస్‌లో పాలుపంచుకున్న ప్రతిఒక్కరికీ ఆయన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయం ఎంతో గర్వకారణమని ప్రశంసించారు. ఎంతో క్లిష్టమైన సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించిన ఇస్రో శాస్త్రవేత్తల ఘనత భావి తరాలకు స్ఫూర్తిదాయకమని అభిప్రాయ పడ్డారు. చంద్రయాన్ -2 ప్రయోగం ల్యాండింగ్ ప్రక్రియలో విఫలమైనా.. ఇస్రో శాస్త్రవేత్తలు కుంగిపోలేదని, పడి లేచిన కెరటంలా.. అకుంఠిత దీక్షతో చంద్రయాన్ -3 ద్వారా విజయం సాధించారని కొనియాడారు. చంద్రుడి దక్షిణధృవంపై కాలు మోపిన తొలి దేశంగా భారత్ నిలవడం మరింత ఆనందాన్ని ఇస్తోందన్నారు. ఈ విజయంతో అంతరిక్ష రంగంలో దేశం తన శక్తి, సామర్థ్యాలు మరోసారి ప్రపంచానికి చాటినట్లయిందన్నారు. ఈ విజయం ప్రపంచ దేశాలకు మార్గదర్శి అనడంలో సందేహం లేదన్నారు.

ఇఒపిఆర్‌డి నాగరాజుకు నివాళులు

ప్రజాశక్తి-కొడవలూరు : మంచి అధికారిగా పేరొందిన ఇఒపిఆర్‌డి వి.నాగరాజును కోల్పోవడం బాధాకరమని డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు ఆవేదన వ్యక్తం చేశారు. మండల ఇఒపిఆర్‌డిగా పని చేస్తూ కాశీ ఘాట్‌లో అకాల మృతి చెందారు. నాగరాజుకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం సంతాప సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ, తహశీల్దార్‌లు పి.సుబ్రహ్మణ్యం, రమాదేవి, ఎంఇఒ జి.వసంత కుమారి, ఎంపిపి గాలి జ్యోతి, అధికారులు పాల్గొన్నారు.